## మండలంలో అసాంఘిక కార్య కలాపాలను

# పూర్తిగా అడ్డుకట్ట వేయాలి

- ప్రజలలో నమ్మకం పెంచే విధం గా పోలీసు విధులను నిర్వర్తిం చాలి
- సిబ్బంది క్రమశిక్షణ, మంచి ప్ర వర్తనను ఆలపరుచుకోవాలి
- విపిఓ విధానాన్ని అమలు చేసి సమాచార వ్యవస్థను పటిష్టం చేయాలి
- స్టేషన్ రికార్డులను ఎప్పటిక ప్పుడు నవీకరిస్తూ, పెండెన్సీ లేకుండా చూడాలి
- సిరికొండ పోలీస్ స్టేషన్ పరిశీలన : జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఐపీఎస్

4లో

ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
సోమవారం 22-12-2025 | పేజీలు: 16



# ఆదివాసీలు విద్యకు ప్రాధాన్యతను కేటాయించాలి



- నాటు వైద్యాని నమ్మకుండా, ప్రభుత్వ ప్రైవేటు వైద్యులను సంప్రదించాలి
- ప్రతి ఒక్కరూ గంజాయి నిర్మూ లనపై జిల్లా పోలీసులకు సహ కరించాలి
- సిరికొండ మండలం కన్నాపూర్, కుంట గూడ, జెండా గూడ గ్రామాలలో ఏర్పాటు చేసిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమాలు
- మారుమూల ఆదివాసి గ్రామా ల ప్రజలకు 500 దుప్పట్లను ఉచితంగా పంపిణీ
- పాల్గొన్న ఎనిమిది ఆదివాసి, గిరిజన గ్రామాల ప్రజలు
- ఆదివాసి సంప్రదాయాన్ని కొన సాగిస్తూ అభివృద్ధి దిశగా అ డుగులు వేయాలి
- సోమవారం నుండి డ్రైవింగ్ లైసెన్స్ మేళా ద్వారా 240 మంది అ భ్యర్థులకు లైసెన్స్ పరీక్షలు
- ఆదివాసీల వైద్య సేవల నిమి త్తం త్వరలోనే మెడికల్ క్యాంప్ ల ఏర్పాటు
- కుంటగూడ గ్రామ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, దు స్తులు అందజేస్తానని హామీ
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్







2లో

# ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ పరీక్ష లో మినహాయించాలి

**పి ఆర్ టి యు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల**

**బి నరేంద్ర బాబు , బివి రమణారావువెల్లడి**

**ఖానాపూర్ డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి):** సర్వీస్‌లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నవాళ్ళకి టెట్ పరీక్ష నుంచి మినాయింపు ఇవ్వాలని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బి నరేంద్ర బాబు,బివి రమణారావు అన్నారు ఆదివారం మండలంలోని పి ఆర్ టి యు భవన్ లో జరిగిన మండల అధ్యక్ష ఎన్నిక కార్యక్రమంలో ఆదివారం పాల్గొని మాట్లాడారు దాదాపు 30 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉండి పనిచేస్తున్న వారికి టెట్ పరీక్ష నుండి మినాయింపు ఇవ్వడానికి ఆ దిశగా పార్లమెంటులో చట్ట సవరణ చేయడానికి గౌరవ శాసనమండలి సభ్యులు శ్రీపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో రాష్ట్ర సంఘము కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిందని ఉపాధ్యాయులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని విద్యా హక్కు చట్టం ప్రకారం 2010 సంవత్సరానికి ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇచ్చే దిశగా రాష్ట్ర సంఘం కృషి చేస్తుందని అన్నారు. ఉపాధ్యాయుల యొక్క పెండింగ్ బిల్స్ రెండు సంవత్సరాలు గడుస్తున్న మంజూరు చేయకపో వడంతో ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారని ప్రభుత్వం ప్రతినెల 700 కోట్లు విడుదల చేస్తామని చెప్పిన హామీ నీ కూడా విస్మరించారని అన్నారు వెంటనే పెండింగ్ బిల్స్ మంజూరు కోసం నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని అన్నారు 51% ఫిట్మెంట్తో నూతన %ా=జ% ని అమలు చేయాలని అన్నారు పెండింగ్లో ఉన్న డి ఏ లను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు సిపిఎస్ విధానాన్ని రద్దుపరిచి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని అన్నారు లోపల ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించని పక్షంలో రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కార్గం ప్రవీణ్ కుమార్ మండల ప్రధాన కార్యదర్శి బెజ్జారపు మురళి, పెంబి మండల అధ్యక్షులు బిరాజా శ్రీనివాసరెడ్డి ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు



## గోడలు పంపు మహిళా సర్పంచ్ ను సన్మానించిన మాల మహానాడు సభ్యులు

**ఖానాపూర్ డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ మండలంలోని గోడలపంపు గ్రామ పంచాయతీ సర్పంచ్ గా గెలిచిన పంబాల నాగవ్వను మండల మాల మహానాడు ఆధ్వర్యంలో అదే గ్రామంలో ఆదివారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ.. రాజకీయ దురుద్దేశ్యం తోనే రాజ్యాంగ బద్ధంగా గెలిచిన నాగవ్వను అసత్యపు ఆరోపణలు చేయటం తగదని సూచించారు. గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. దళితుల ఐక్యతను దెబ్బతీసే కుట్రలు చేయడాన్ని నాయకులు కండించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు ద్యావతి రాజేశ్వర్, నేత శ్యాం, పందుగ పెద్దులు, దాసరి రాజేశ్వర్,మగ్గిడి సురేష్,చుక్కల రాజేశ్వర్,గుడిమందుల శ్రీహరి, ద్యావతి దామోదర్,మేకల సంజయ్, మేస సతీష్ తదితరులు ఉన్నారు.

# ఆదివాసీలు విద్య కు మొదటి ప్రాధాన్యతను కేటాయించాలి





**సిరికొండ, డిసెంబర్,21, (ప్రజా జ్యోతి):** మారుమూల ఆదివాసి గిరిజన గ్రామ ప్రజలకు పోలీసులకు మ ధ్య సత్సంబంధాలు మెరుగుపర చాలని, చలికాలం దృష్ట్యా ఆదివారం సిరికొండ మండల కేంద్రం నుండి దాదాపు 20 కి లోమీటర్లు అడవి మార్గంలో ప్రయాణించి కన్నాపూర్, కుం ట గూడ, జెండా గూడ గ్రామా ల లో 8 గ్రామ ప్రజలకు ఏర్పా టు చేసిన ఉచిత దుప్పట్లు పంపిణీ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపి ఎస్ పాల్గొన్నారు. మొదటగా జిల్లా ఎస్పీ, ఉట్నూర్ అదనపు ఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్ ల కు గ్రామ ప్రజలు ఘనంగా స్వా గతం పలికారు. అధికారులను గ్రామస్తులు శాలువాతో సత్క రించారు. తదుపరి 3 గ్రామాల లో ఏర్పాటు చేసిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమాలలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సాంప్రదా యాన్ని కాపాడుకుంటూ ఆది వాసి ప్రజలు చదువుపై ప్రాధా న్యత కేటాయించాలని, ఉన్న త లక్ష్యాలను ఏర్పరచుకొని ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల ను సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్ర జలు ఎలాంటి వైద్య సేవల కై నా ప్రభుత్వ ప్రైవేటు ఆసుప త్రులను సంప్రదించాలి అన్నా రు. త్వరలో ఈ ఆదివాసి గూ డాలలో మెగా మెడికల్ క్యాం పు ఏర్పాటు చేసి వైద్య సేవల ను ఉచితంగా అందించడం జ రుగుతుందని తెలిపారు. యు వత కై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డ్రైవింగ్ లైసెన్స్ మేళా లో 240 అభ్యర్థనలో రాగా సో మవారం నుండి వారికి మొద టి లెర్నింగ్ లైసెన్స్ టెస్ట్ లు ని ర్వహించడం జరుగుతుంది. యువత ముఖ్యంగా మాదక ద్రవ్యాల వ్యసనాల బారిన పడ కుండా, గంజాయి లాంటి వాటి కి దూరంగా ఉండాలని, చదు వుపై దృష్టి సారించి తమ కు టుంబాల అభివృద్ధికి పాటు పడాలని ఆకాంక్షించారు. గం జాయి రహిత సమాజ నిర్మా ణం లో గ్రామాల సహకారం అందించాలని తెలిపారు. యు వత మంచి విద్య తో ఉన్నత స్థాయి ఉద్యోగాలను సాధించి గ్రామాల,ప్రజల అభివృద్ధికి స హాయ పడాలని తెలిపారు. మూడు గ్రామాలలో వేరువేరు గా ఏర్పాటు చేసిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో దాదా పు 8 గ్రామాల ప్రజలు పాల్గొన గా, వారికి 500 దుప్పట్లను అందించడం జరిగిందని తెలి పారు. ఆదివాసిలు అన్ని రకా లుగా అభివృద్ధి చెంది, ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపా రు. చలికాలం జిల్లా లో తీవ్ర రూపం దాల్చడంతో గిరిజనుల కు దుప్పట్ల పంపిణీ కార్యక్రమా న్ని నిర్వహించారు. ప్రత్యేకంగా కుంట గూడ గ్రామ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యా ర్థులకు నూతన పాఠ్యపుస్తకా లు, దుస్తులను ఉచితంగా అం దజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ అదన పు ఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్, సిరికొండ ఎస్ఐ ఎస్ పూజ, గ్రా మ సర్పంచులు, మాజీ జెడ్పిటి సి సభ్యులు, ఆదివాసి నాయ కులు, ప్రజలు, పోలీస్ సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.



## పి ఆర్ టు యు అధ్యక్షుడిగా దురిశెట్టి శ్రీనివాస్



**ఖానాపూర్ డిసెంబర్ 21( ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ మండలం పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులుగా దుర్శెట్టి శ్రీనివాసను ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నుకున్నారు స్థానిక విద్యానగర్ లో గల పిఆర్టియు భవన్లో ఉపాధ్యాయ సభ్యులు పాల్గొని విఆర్ఓ అధ్యక్షుడిగా శ్రీనివాసును ఎన్నుకొని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో రాష్ట్రబాద్యులు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరేంద్రబాబు రమణారెడ్డి,కోట వేణు అంబటి గంగన్న బెజ్జంకి మురళి బోనగిరి నరేందర్ తో పాటు పలువురు ఉపాధ్యాయులు శ్రేయోభిలాషులు శ్రీనివాస్ ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు

## సన్మానం



**బోథ్,డిసెంబర్ 21(ప్రజా జ్యోతి) :** పట్నాపూర్ గ్రామ పంచాయతీలో రెండవ సారి పోటీ చేసి భారీ మెజారిటీ తో గెలుపొందిన సర్పంచ్ పంద్రం సుగుణశంకర్ దంపతులకు బోథ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయవాదుల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు వామన్ రావ్ దేశ్ పాండే మాట్లాడుతూ కష్ట పడి పనిచేసే నాయకులను తప్పకుండ ప్రజలు గుర్తించుకుంటారని మీరు చేసిన అభివృద్ధి పనులే ఇంతటి మెజారిటీకి మార్గం చూపాయని తెలిపారు. మున్ముందు ఇంకా మంచి పనులు చేసుకొని గుర్తింపును పొందాలని తెలిపారు ఈకార్యక్రమంలో న్యాయవాదులు రూపేందర్ సింగ్ ఆదెపు హరీష్ ఎట్టం రాములు యాదవ్ కుమ్మరి విజయ్ కుమార్ దమ్మాపాల్ టీచర్ తోడసం భూమన్న తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎంతోమంది తమ ప్రాణాలను త్యాగం చేశారు



## " నవ సమాజం లో యువతరం" అంశం పై కవుల కవితా గానం

మంచిర్యాల, 21,డిసెంబర్, (ప్రజాజ్యోతి): మంచిర్యాల జిల్లా సాహితి సంరక్షణ సమితి డిసెంబర్ మాస మొదటి సమావేశం ఆదివారం మంచిర్యాలలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ (ఓవర్ బ్రిడ్జి) వద్ద జిల్లా సాహితి సంరక్షణ సమితి సంస్థ అధ్యక్షుడు దండనాయకుల వామన్ రావు అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి సంస్థ సంయుక్త కార్యదర్శి బెల్లాల సుగుణాకర్, ఘనపురం సంతోష్ యువకవులు, విద్యార్థులు హాజరయ్యారు .నేటి ఈ కవి సమ్మేళనంలో " నవ సమాజం లో యువతరం " అనే అంశం పై కవులు తమ కవితా గానం చేశారు. సమితి అధ్యక్షులు మాట్లాడుతు, సాహితీ సంరక్షణ సమితి నిర్వహిస్తున్న కార్యక్రమాలలో యవత పాలుపంచుకొని తెలుగు కవులుగా, తెలుగు సంస్కృతి సంప్రదాయలను కాపాడుతూ చక్కని సమసమాజ నిర్మాణం లో స్వచ్ఛందంగా బాగస్వాములు కావాలని స్వాగతించారు.

## ఘనంగా అయ్యప్ప ఆరాట్టు ఉత్సవం





జన్నారం,డిసెంబర్21(ప్రజాజ్యోతి) అయ్యప్ప దీక్షలో అయ్యప్ప స్వామి కి అత్యంత పవిత్రమైన పూజ ఆరాట్టు ఉత్సవం.శబరిమల లో అయ్యప్ప స్వామికి ఎలాగైతే ఆరాట్టు ఉత్సవం నిర్వహిస్తారో అదేవిధంగా జన్నారం మండల కేంద్రంలోని హరి హర పుత్ర అయ్యప్ప దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆరాట్టు ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప,గణపతి,సుబ్రహ్మణ్య ఉత్సవ విగ్రహాలను మండలంలోని బాదంపెల్లి గోదావరి నది తీరంలో వేద పండితులు కాకెరీ రాజరాజేంద్ర శర్మ ,సంజయ్ త్రిపాఠి ల ఆధ్వర్యంలో అభిషేకాలు,అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను గోదావరి నదిలో చక్ర స్నానాలు నిర్వహించారు. అక్కడినుండి మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం నుండి అయ్యప్ప దేవాలయం వరకు స్వాములు పేటతుళ్ళి ఆడుతూ,భజనలు చేస్తూ వెళ్లారు.ఈ ఆరాట్టు ఉత్సవంలో ఆలయ అధ్యక్షుడు శీల చంద్ర శేఖర్ గురు స్వామి, కోశాధికారి రమేష్ గౌడ్ గురుస్వామి, ప్రధాన కార్యదర్శి కిషన్ రెడ్డి మరియు

## తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర నాలుగవ మహాసభలను విజయవంతం చేయాలి

### తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు జైపాల్ సింగ్



మంచిర్యాల, 21,డిసెంబర్, (ప్రజాజ్యోతి): మంచిర్యాల లో తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు పూర్తి కాబోతున్నదని రాష్ట్ర ఏర్పాటు కోసం తెలంగాణ ప్రజలు 40, సంవత్సరాలు అవిశ్రాంత పోరాటం నడిపారని, ఈ క్రమంలో ఎంతోమంది తమ ప్రాణాలను త్యాగం చేశారన్నారని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు జైపాల్ సింగ్ అన్నారు . తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర నాలుగవ మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు జైపాల్ సింగ్ కోరారు .4వ మహాసభల కరపత్రాలను జిల్లా కేంద్రం లో ఆదివారం ఆవిష్కరించిన అనంతరం తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్) జిల్లా అధ్యక్షుడు జైపాల్ సింగ్ మాట్లాడారు . వ్యక్తులుగా, శక్తులుగా సంస్థలుగా తెలంగాణ సమాజం సంవాదం నడిపిందని, సంభాషించిందని, రగిలిపోయిందన్నారు . మొదటి దశ తెలంగాణ ఉద్యమ పోరాటంలో ఉద్యోగుల విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారని, 360 మంది విద్యార్థులు పోలీసు తూటాలకు బలయ్యారని, తర్వాత కాలంలో ఉద్యోగులు తమ హక్కుల కోసం పోరాడుతూ తెలంగాణ ఆకాంక్షలు సజీవంగా ఉంచారన్నారు . 90 వ దశకంలో దేశవ్యాప్తంగా చిన్న రాష్ట్రాల ఏర్పాటు మరోసారి ఎజెండ పైకి వచ్చిందని, ఈ నేపథ్యంలో తెలుగు నేలలో ప్రధాన విప్లవ పార్టీ గా ఉన్న పీపుల్స్ వార్ తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను బలపరిచే డాక్యుమెంట్ ను విడుదల చేసిందని, ఆ డాక్యుమెంట్ ప్రజలను, ప్రజా స్వామికవాదులను, మేధావులను, కళాకారులను విశేషంగా ప్రభావితం చేసిందన్నారు . ఈ క్రమంలో భువనగిరి డిక్లరేషన్, సూర్యాపేట డిక్లరేషన్, వరంగల్ డిక్లరేషన్లు తెలంగాణ సమాజం లో పెద్ద కదలికను తీసుకువచ్చాయని మేధావులు ఒకవైపు, కవులు, కళాకారులు మరోవైపు, సాహిత్య కృషి చేశారని తెలిపారు . తెలంగాణ జన సభ, తెలంగాణ ఐక్యవేదిక, తెలంగాణ మహాసభ, తెలంగాణ సంస్కృతి వేదిక, తెలంగాణ స్టడీ ఫోరం వంటి సంస్థలు ఏర్పాడి నిర్మాణాత్మక కృషి చేశాయని, 2001 లో కొందరు పార్లమెంటరీ రాజకీయ నాయకుల తెలంగాణ ఉద్యమంలోకి ప్రవేశించి తమ ప్రయోజనాల కోసం ఉద్యమాన్ని ఉపయోగించుకున్నారని, 2004 లో అధికారంలోకి వచ్చిన రాజశేఖర్ రెడ్డి తెలంగాణ ఉద్యమంపై తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి హత్యలు, దాడులు, బెదిరింపులు, అరెస్టులు కొనసాగించారన్నారు . పార్లమెంటరీ రాజకీయ నాయకులు కూడా అనేక పరిమితులు విధించారని, ఈ కారణాల వల్ల తెలంగాణ ఉద్యమంలో స్తబ్దత ఏర్పడిందని, ఇది గమనించిన ఉద్యమకారులు తెలంగాణ ఐక్య కార్యాచరణ కమిటీ గా ఏర్పడి క్షేత్ర స్థాయి ఉద్యమాలకు పూనుకున్నారని అమరుడు గద్దర్ నాయకత్వంలో ఉద్యమకారులందరూ తెలంగాణ వ్యాప్తంగా శాంతియాత్ర చేశారని, ఈ కాలంలోనే రాజశేఖర్ రెడ్డి మరణం , కేసీఆర్ ఆమరణ దీక్ష తెలంగాణ సమాజంలో కదలిక తీసుకువచ్చిందని, కేంద్ర ప్రభుత్వం 2009 డిసెంబర్ 9 న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ మొదలు పెడుతున్నట్లు ప్రకటించి వెనువెంటనే వెనక్కి తగ్గిందన్నారు . ఈ సందర్భంగా విద్యార్థి జేఏసీ ఏర్పడిందని, రాజకీయ జేఏసీ ఉనికి లోకి వచ్చిందని, మళ్ళీ తెలంగాణ ఉద్యమం లో దోబూచులాట మొదలైందని, ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో తెలంగాణ ఉద్యమకారులందరూ ఏకమై 2010 అక్టోబర్ 9న అమరుడు గద్దర్ నాయకత్వంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టిపిఎఫ్) ఏర్పడిందని తెలిపారు . పార్లమెంట్లో తెలంగాణ బిల్లులు ప్రవేశపెట్టాలని డిమాండ్ తో టీపీఎఫ్ పని చేసిందని, తెలంగాణలో ప్రజాస్వామ్యం పునరుద్ధించాలని లక్ష్యంతో తన కార్యకర్తలను రూపొందించుకుందని, అమరులు గద్దర్, ఆకుల భూమయ్య, మద్దిలేటి ల నాయకత్వంలో పనిచేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో టిపిఎఫ్ క్రియాశీలక పాత్ర పోషించిందని, 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా కొత్త రాష్ట్రంలో ప్రజాస్వామిక హక్కులు, అమలు కోసం అనేక ఉద్యమాలను నిర్వహించిందని తెలిపారు . కేసీఆర్ అమలు చేసిన ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాజీలేకుండా సంస్థ పోరాడిందని, ఈ క్రమంలో కెసిఆర్ ప్రభుత్వం 2018 నుంచి నిర్బంధాన్ని అమలు చేసి టీపీఎఫ్ నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేసి జైలు పాలు చేసిందని అయినా కూడా సంస్థ తిరిగి తన బలాన్ని కూడగట్టుకుని ప్రజల్లో పనిచేస్తూనే ఉందని, ఈ క్రమంలో రాష్ట్ర నాలుగో మహాసభలు జరుపుకోవడానికి సంసిద్ధమయిందన్నారు . అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాసభలను ప్రజలు ,ప్రజాస్వామ్యవాదులు, విద్యార్థులు, కార్మికులు, రైతులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈనెల 28, 29 తేదీలలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరుగనున్న మహాసభలను విజయవంతం చేయాలని జైపాల్ సింగ్ , పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాడి చంద్రయ్య, కార్యదర్శి పోచం, ఉపాధ్యక్షులు ఆనంద్, మల్లయ్య, నంబన్న, సంతోష్, సత్యనారాయణ, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## కవయిత్రీ సుబ్బాయమ్మకు ఆకసం సాహితీ పురస్కార ప్రధానం

**మంచిర్యాల, 21,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** సాహితీ రంగంలో విశేష సేవలు అందిస్తున్న మంచిర్యాల జిల్లా సాహితీ సంరక్షణ సమితి ఉపాధ్యక్షురాలు కవయిత్రీ సుబ్బాయమ్మకు ఆకసం సాహితీ పురస్కారమును ఆదివారం ప్రధానం చేశారు . ఈ సంవత్సరం ప్రముఖ కథా రచయిత్రి ఐ వి .సుబ్బాయమ్మకు ఆకసం సాహితీ పురస్కారం-2025 ను ప్రధానం చేయడం జరిగిందని జిల్లా సాహితి సంరక్షణ సమితి సంస్థ అధ్యక్షుడు దండనాయకుల వామన్ రావు తెలిపారు . ఆకసం 14వ, వార్షికోత్సవం లో భాగంగా ప్రతి సంవత్సరం సాహితీ పురష్కార ప్రధానమును ఆనవాయితీ కొనసాగిస్తున్నట్లు తెలిపారు . ఆకసం సభ్యులు పాల్గొని కవయిత్రీ సుబ్బాయమ్మను సత్కరించి పురస్కార ప్రధానం చేసినందులకు శుభాకాంక్షలు తెలియపారు .ఈ కార్యక్రమం లో సాహితీ సంరక్షణ సమితి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## వర్తక సంఘం ఆధ్వర్యంలో పొనకల్ సర్పంచ్ కు సన్మానం


**జన్నారం,డిసెంబర్21(ప్రజాజ్యోతి)** మండల కేంద్రంలోని వర్తక సంఘ భవనంలో ఆదివారం రోజున పట్టణ వర్తక సంఘం ఆధ్వర్యంలో భారీ మెజారిటీతో గెలుపొందిన పొనకల్ గ్రామపంచాయతీ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గతంలో మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ పొనకల్ గ్రామానికి చేసిన సేవలు అభివృద్ధిని చూసి మళ్లీ ఆయన సతీమణి సుష్మ ను మళ్లీ అదేవిధంగా పొనకల్ గ్రామాన్ని అభివృద్ధి చేస్తుందని నమ్మకంతో పొనకల్ గ్రామ ప్రజలు సర్పంచ్ గా గెలిపించారు.మేజర్ గ్రామపంచాయతీ లో 2919 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందడం గర్వకారణమని,పొనకల్ గ్రామపంచాయతీ చరిత్రలో ఇప్పటివరకు ఇంత భారీ మెజార్టీ సాధించిన వారే లేరని అన్నారు.ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షుడు వొజ్జల వామన్, ప్రధాన కార్యదర్శి జక్కు రమేష్, కోశాధికారి కొమురవెల్లి శివరామకృష్ణ,మాజీ జడ్పీటీసీ ఎర్ర చంద్ర శేఖర్,వర్తక సంఘం గౌరవ అధ్యక్షుడు మల్యాల బాపు,మాజీ అధ్యక్షుడు బండారు మారుతి రాజ్,జక్కు సత్తయ్య మరియు వర్తక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

**ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సన్మానం**

పొనకల్ పట్టణ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా గెలుపొందిన పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ ను ఘనంగా సన్మానించారు. పొనకల్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో అధ్యక్షుడు బోయని నర్సయ్య,కార్యదర్శి మ్యాకల కిరణ్,కోశాధికారి ఐలవేని రవి రాజన్న,తిరుపతి, శేఖర్,సాయి,రవి,జంగా తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# గాంధీ పేరు తొలగింపు అప్రజాస్వామికం: ఆత్రం సుగుణక్క





## ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలని బీజేపీ ప్రయత్నం


**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 21ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ పట్టణంలో జాతీయ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆందోళన నిర్వహించాయి. ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు ముందుగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ, మహాత్మా గాంధీ పేరు దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని అన్నారు. గాంధీ పేరు పలికితే బీజేపీ నేతలు ఉలిక్కిపడుతున్నారని, గాంధీ కుటుంబం పేరు వినిపిస్తే వారి గుండెల్లో భయం పుట్టుతుందని విమర్శించారు. గాడ్సేను పూజించే ఆలోచనలున్నవారే గాంధీ పేరు తొలగించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు.జాతీయ ఉపాధి హామీ పథకాన్ని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ నేతృత్వంలో తీసుకొచ్చిందని గుర్తు చేశారు. ప్రజలకు 100 రోజుల ఉపాధి కల్పించే ఈ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి బీజేపీ ప్రయత్నిస్తోందని, 2014 నుంచి అధికారంలోకి వచ్చిన తర్వాత నిధుల కోతలు విధిస్తూ వస్తోందని అన్నారు. తాజాగా పథక వ్యయాల్లో 40 శాతం రాష్ట్రాలే భరించాలని కేంద్రం చెబుతోందని విమర్శించారు. జాతీయ ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరు తొలగించడం అప్రజాస్వామిక చర్యగా పేర్కొంటూ, మహాత్మా గాంధీ పేరును ప్రజల మనసుల నుంచి తొలగించడం ఎవరి వల్లా కాదన్నారు. రాజ్యాంగాన్ని మార్చే కుట్రలకు బీజేపీ తెరలేపుతోందని, మనుస్మృతి అమలు చేయాలనే పన్నాగాలు చేస్తున్నదని ఆరోపించారు.అదేవిధంగా సోనియా గాంధీ కుటుంబంపై కక్షపూరితంగా కేసులు పెట్టడం ద్వారా రాజకీయ ప్రతీకారం తీర్చుకుంటున్నారని విమర్శించారు. గాంధీ, నెహ్రూ దేశానికి చేసిన త్యాగాలను మరిపించే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తోందన్నారు. లౌకిక దేశంలో మోదీ, అమిత్ షా విధానాలు పనిచేయవని, కులాలు%-%మతం పేరిట రాజకీయం చేసే వారికి ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పుస్తకంను మించిన నేస్తం ప్రపంచంలో లేదు

## పుస్తకాలు చదవడం మెదడు కు వ్యాయామం కలుగజేస్తుంది

## బుక్ ఫెయిర్ ను సందర్శించిన సింగరేణి విశ్రాంత ఉద్యోగులు




**మంచిర్యాల, 21,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** పుస్తకంను మించిన నేస్తం ప్రపంచంలో లేదని, పుస్తకాలు చదవడం మెదడు కు వ్యాయామం కలుగజేస్తుందని కార్మికుల సమస్యలపై వ్యాసాలు రచించే సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు మెరుగు రాజయ్య, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ లు తెలిపారు . ప్రతి సంవత్సరం డిసెంబర్ నెలలో హైదరాబాద్ లో జరిగే బుక్ ఫెయిర్ జరుగుతుంది. ఈ సారి ఎన్. టి.ఆర్ స్టేడియం లో జరిగిన 38 వ బుక్ ఫెయిర్ కు ప్రముఖ తెలంగాణ కవి అందెశ్రీ ప్రాంగణం అని నిర్వాహకులు నామకరణం చేశారు.ఈ పుస్తక ప్రాంగణంలో దాదాపు 350 పైగా బుక్ స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ స్టాల్స్ లో రాజకీయ, సాహిత్యం, చరిత్ర, ఆధ్యాత్మిక, విజ్ఞాన, వినోద రంగాలకు చెందిన పుస్తకాలను మరియు పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను, పిల్లలను ఆనందింపజేసే పుస్తకాలను ప్రచురణకర్తలు అమ్ముతున్నారు.ఈ పుస్తక ప్రదర్శనశాలను కార్మికుల సమస్యలపై వ్యాసాలు రచించే సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు మెరుగు రాజయ్య, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ లు ఆదివారం సందర్శించి తమ అభిప్రాయాలను తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రిటైర్డ్ ఉద్యోగులు కేవలం ఇంట్లో కూర్చొని టి.వి,లలో వచ్చే వినోద కార్యక్రమాల వీక్షణం కొరకై పరిమితం కాకుండా ప్రతి రోజు కనీసం మూడు గంటలు దిన పత్రికలు,పుస్తకాలు చదవడం వలన మతిమరుపు రాకుండా ఉంటుందన్నారు."పాత చొక్కా నైనా తొడుక్కో, కానీ ఒక మంచి పుస్తకం కొనుక్కో"అని పలికిన కందుకూరి వీరేశలింగం సూక్తి పాటిస్తూ పుస్తకాలు కొనుగోలు చేశామని వారు తెలిపారు.



## మెరుగు సురేష్ కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

### ఆయన మరణం తీరని లోటు.. కుటుంబ అభ్యున్నతి కోసం ఆత్మీయ మిత్రునిగా కృషి చేస్తాను

**మంచిర్యాల, 21,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** కరీంనగర్ జ్యోతి నగర్ చెందిన మెరుగు సురేష్ కుమార్ శనివారం ఆకస్మిక మృతి చెందిన సందర్భంగా ఆయన ఆత్మీయ మిత్రుడు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, సోదరుడు సంపత్ కుమార్, మిత్రబృందంతో కలిసి ఆదివారం కుటుంబ సభ్యుల్ని భార్య పిల్లల్ని, పరామర్శించి మనోధైర్యం నింపారు. ఇందులో మంచిర్యాల కు చెందిన వారు కూడా ఉన్నారు . సురేష్ కుమార్ భార్య సువర్ణ,తల్లి నరసమ్మ, పిల్లలతో మంత్రి మాట్లాడుతూ, బాల్యాన్ని గుర్తు చేసుకుంటూ సురేష్ కుమార్ ప్రజ్ఞ పాటవాలను, ఆయన పర్యావరణ, మిత్ర ఏకశిల హ్యాండ్ మేడ్ పేపర్స్ పరిశ్రమ ద్వారా అవార్డు పొంది ఉత్తమ అవార్డు, ఎంబీఏ గోల్డ్మెడల్ లిస్ట్, ఉత్తమ హ్యాండ్ బాల్ రాష్ట్రస్థాయి ఉత్తమ ప్లేయర్ అని గుర్తుచేసుకున్నారు. ఆయన మరణం పట్ల తీవ్రమైన దిగ్భ్రాంతిని విచారాన్ని వ్యక్తం చేస్తూ సురేష్ కుమార్ లన్ని లోటు తీర్చలేనిదన్నారు. కుమారులు శశాంక్, ఆశితోష్ ల ఉన్నత చదువుల కోసం, కుటుంబ అభ్యున్నతి కోసం తనవంతుగా బాల్య మిత్రునిగా తప్పనిసరిగా కృషి చేస్తానని మనోధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మెరుగు సుభాష్ భూమయ్య డా. శిరీష ,డా. శ్రీధర్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత గుండేటి యోగేశ్వర్ కుటుంబ సభ్యులు మిత్రులు పాల్గొన్నారు.

## టెంట్ హౌస్ యూనియన్ ఆధ్వర్యంలో పలువురికి సన్మానం

**జన్నారం,డిసెంబర్21(ప్రజాజ్యోతి)** జన్నారం మండల కేంద్రంలో ఆదివారం రోజున జన్నారం మండలం టెంట్ హౌస్ యూనియన్ అధ్యక్షులు పర్ల శంకర్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన టెంట్ హౌస్ మిత్రులైన లక్ష్మీ రాజం, రవి నాయక్ , ముంజంపల్లి సాయి, లక్ష్మణ్, తిరుపతి, లను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడే మనస్తత్వం గల వారికి ప్రజలు ఓట్లు వేసి పట్టం కట్టారని వారియొక్క మంచితనమే వాళ్ళను గెలిపించిందని కొనియాడారు ఈ కార్యక్రమం లో టెంట్ హౌస్ యూనియన్ నాయకులు గౌరవ అధ్యక్షులు మెంగని సదన్న, కోశాధికారి నిమిషకవి రాజేందర్, ఉపాధ్యక్షులు కందుల రాజేందర్, సీనియర్ నాయకులు పులి శెట్టి శ్రీనివాస్, కొత్త వేణుగోపాల్ గుప్తా, గాజుల మల్లేష్, ఏ వన్ డెకరేషన్ అలీం పాల్గొన్నారు.




# మాజీ విశ్రాంత ఉద్యోగులకు( కార్మికులకు) శుభ వార్త

### 34 శాతం లాభాల వాటా, పిఎల్ఆర్ బోనస్ (దీపావళి) చెల్లింపులు

### ఉత్తర్వులు జారీ చేసిన సింగరేణి యాజమాన్యం



**మంచిర్యాల, 21,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** సింగరేణిలో వివిధ కారణాలతో 2024-25 ఆర్థిక సంవత్సరంలో పదవి విరమణ పొందిన మాజీ విశ్రాంత ఉద్యోగులకు ( కార్మికులకు) చెల్లించవలసిన సింగరేణికి వచ్చిన లాభాలలో 34 శాతం లాభాల వాటా, అదేవిధంగా పిఎల్ఆర్ అనగా దీపావళి బోనస్ 1 లక్ష 30 వేలను చెల్లించడానికి సింగరేణి యాజమాన్యం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. లాభాల వాటా చెల్లింపు వివరాల ప్రకారం.... 2024-25 సంవత్సరంలో 1.4.2025 నుంచి 31.08.2025 వరకు ఏ కారణం చేతనైనను కంపెనీ సేవలను విడిచిపెట్టిన అర్హత గల మాజీ విశ్రాంత ఉద్యోగులకు 34 శాతం లాభాల వాటాను చెల్లిస్తారు. ఈ చెల్లింపులకు కొన్ని విధి విధానాలను యాజమాన్యం ఉత్తర్వులు పేర్కొన్నది. పదవిలో ఉన్నప్పుడు కంపెనీకి ఏమైనా బకాయిలే ఉంటే వాటిని రికవరీ చేస్తారు. అదేవిధంగా కంపెనీ సర్వీసులో ఉన్నప్పుడు కేటాయించిన క్వార్టర్ ను ఖాళీ చేస్తేనే లాభాల వాటాను వారి బ్యాంకు అకౌంట్లో జనం చేయనున్నట్లు యాజమాన్యం తెలిపింది. అదేవిధంగా పిఎల్ఆర్ బోనస్ అనగా దీపావళి బోనస్ 1 లక్ష 30 వేలను అర్హత గల కార్మికుల బ్యాంక్ ఖాతాలో ఈనెల 24న సింగరేణి యాజమాన్యం జమ చేయనున్నట్టు తెలిపింది. అదేవిధంగా ఈ బోనస్ చెల్లింపుకు కోసం కూడా కొన్ని విధి విధానాలను రూపొందించింది. మొత్తం ఆర్థిక సంవత్సరం అంటే 1.4.2024 నుంచి 31.03.2025 మధ్య పదవి విరమణ పొందిన వారికి వారు చేసిన డ్యూటీల వాస్తవ మస్టర్ల ప్రకారం అనగా అండర్ గ్రౌండ్ లో 190 మస్టర్లు పనిచేసిన వారికి, సర్ఫేస్ లో 240 మస్టర్లు చేసిన వారికి అనగా వస్తవ మస్టర్లు ఉన్నట్లయితే అలాంటి వారికి మొత్తం బోనస్ అనగా 1 లక్ష 30 వేలను అర్హతగా వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తారు. వాస్తవానికి 30 వాస్తవ మస్టర్లు ఉంటేనే ఈ బోనస్ ను పొందడానికి అర్హులవుతారు. తక్కువ మస్టర్లు చేసిన వారికి ఒక మస్టర్ కు ఇంత అని వారు చేసిన వాస్తవ మస్టర్లకు లెక్క కట్టి చెల్లించడం జరుగుతుంది . అయితే ఈ విషయంలో కూడా వారు సర్వీసులో ఉన్నప్పుడు వారికి కేటాయించిన కంపెనీ క్వార్టర్ ను ఖాళీ చేస్తేనే వారి ఖాతాలో జమ చేయనున్నట్లు సింగరేణి యాజమాన్యం పేర్కొన్నది. ఒకవైపు లాభాల వాటా , మరోవైపు దీపావళి బోనస్ లు రెండు కలిపి దాదాపు 3 లక్షల లోపు అర్హత గల మాజీ విశ్రాంత కార్మికులకు అందుతున్నాయి. ఇదిలా ఉండగా సర్వీసులో ఉన్నప్పుడు కంపెనీ కేటాయించిన క్వార్టర్ ఖాళీ చేస్తేనే ఈ రెండింటికి సంబంధించిన మొత్తాలను జమ చేయనున్నట్లు సింగరేణి యాజమాన్యం తన సర్కులర్ లో పొందుపరచడంతో ఇటు విశ్రాంత కార్మికులు ఆగ్రహంతో పాటు, ఆవేదనలను వెలిబుచ్చారు . అటు గుర్తింపు సంఘంతో పాటు, మిగతా సంఘాలు కూడా ఆగ్రహాన్ని వెలిబుచ్చారు . చివరికి సింగరేణిలో ఉన్న గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు వి సీతారామయ్య, కొరిమి రాజకుమార్ లు యజమాన్యంతో సంప్రదించడంతో సమస్య పరిష్కారమైంది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఏఐటీయూసీ ఒత్తిడి మేరకు రిటైర్డ్ అయిన కార్మికులకు లాభాల వాటా అదేవిధంగా, పి ఎల్ ఆర్ బోనసులను కంపెనీ క్వార్టర్ కాళీ చేయకున్నా రిటైర్డ్ కార్మికులకు చెల్లించడానికి అంగీకరించిందని తెలిపారు. క్వార్టర్ ఖాళీ చేయని రిటైర్డ్ అయిన కార్మికులకు కూడా అందరిలాగే డబ్బులు వారి బ్యాంకులో జమ అవుతాయని కావున ఈ విషయాన్ని కార్మికులు గమనించాలని వారు కోరారు.

# పెటీక ఉద్యోగుల హక్కుల సాధన కోసం సమిష్టిగా పోరాడదాం

### శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి పెటీక ఉద్యోగుల సంఘం నాయకులు




**మంచిర్యాల/నస్పూర్, 21,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** పెటీక ఉద్యోగుల హక్కుల సాధన కోసం రాష్ట్ర కమిటీ నాయకత్వంలో సమిష్టిగా పోరాడదామని శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి పెటీక ఉద్యోగుల సంఘం నాయకులు పిలుపునిచ్చారు. నస్పూర్ కాలనీలో ఆదివారం నిర్వహించిన సింగరేణి పెటీక ఉద్యోగుల సమావేశం విజయవంతంగా ముగిసింది. ఈ సమావేశంలో సింగరేణి సంస్థలో పనిచేస్తున్న పెటీక ఉద్యోగుల సమస్యలు, ఉద్యోగుల సంక్షేమం, అలాగే భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు . ఈ సింగరేణి పెటీక ఉద్యోగుల సమావేశం లో కీలక తీర్మానాలు చేసి ఆమోదించారు . రాష్ట్ర కమిటీకి అనుబంధంగా పనిచేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు . అదేవిధంగా శ్రీరాంపూర్ ఏరియా స్థాయి పెటీక ఉద్యోగుల కమిటీని ఏర్పాటు చేసి, ఆ కమిటీ వివరాలను రాష్ట్ర కమిటీకి అందజేయాలని నిర్ణయం తీసుకున్నారు. సమావేశంలో ప్రధానంగా చర్చించిన అంశాలను నాయకులు తెలిపారు .పెటీక ఉద్యోగుల ఎంప్లాయిస్ వెల్ఫేర్ , భద్రతా సమస్యలు, ప్రమోషన్లు, బదిలీలు, సర్వీస్ అంశాలలో న్యాయం, పారదర్శకత, ఆరోగ్య సదుపాయాలు, మెడికల్ రీఈంబర్స్మెంట్, ఇన్సూరెన్స్ వంటి సామాజిక భద్రత అంశాలు, యువ ఉద్యోగులకు మార్గదర్శనం, అవగాహన కార్యక్రమాలు, సమాజ ఉద్యోగుల ఐక్యత, సంఘ బలోపేతం చేయాలని అన్నారు . సమావేశంలో తీసుకున్న తీర్మానాలను కూడా తెలిపారు . ఏరియా స్థాయిలో ఉద్యోగుల సమస్యలను గుర్తించి, సంఘటితంగా రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకెళ్లడం, ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా సంఘ కార్యకలాపాలను మరింత చురుకుగా కొనసాగించడం చేయాలని అన్నారు . ఈ సమావేశంలో సుమారు 250 మంది పెటీక ఉద్యోగులు పాల్గొని, సంఘ బలోపేతానికి తమ పూర్తి మద్దతు ప్రకటించారు. రాబోయే రోజుల్లో పెటీక ఉద్యోగుల సంక్షేమం కోసం మరిన్ని కార్యాచరణలు చేపట్టనున్నట్లు నాయకులు తెలిపారు. ఈ సమావేశం సింగరేణి పెటీక ఎంప్లాయిస్ ఇంచార్జి కన్వీనర్ పేరం రమేశ్ గ ఆధ్వర్యంలో నిర్వహించారు .



## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**మందమర్రి, డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అభిమాన సంఘం ఆధ్వర్యంలో నాయకులు షేక్ అజీమొద్దీన్ గృహం వద్ద ఆదివారం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకుని వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు అజీమొద్దీన్ మాట్లాడుతూ అభిమాన నాయకుడు, జన హృదయ నేత వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం మాజీ ముఖ్యమంత్రి హెూదాలో జగన్ మోహన్ రెడ్డి అమోఘమైన కృషి చేశారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించి వైఎస్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గం నాగేష్ నేత, సుద్దాల ప్రభుదేవా, నందిపాట రాజ్ కుమార్, కవి రాజ్ సుందర్, జవీద్ పాషా, లోబో చింటూ, అజయ్, షారూక్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి కొలువుదీరనున్న గ్రామ పాలకులు!

**చింతలమానేపల్లి: డిసెంబర్ 21, (ప్రజాజ్యోతి).** ఎన్నికల హడావుడితో గ్రామాల లోని నాయకులు నిద్రలేని రాత్రులు గడుపుతూ ఓటర్లను ఆకర్షించడానికి విశ్వప్రయత్నాలు చేశారు. అభ్యర్థులు ఒకరిని మించి మరొకరు పోటీపడుతూ ప్రచార పర్వాన్నీ ముగించు కొని మూడు విడతలుగా ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు.

12,702 గ్రామ పంచాయతీలకు ప్రథమపౌరుడి నియామకాలు జరిగి పోయాయి. 2025 డిసెంబర్ 22న అధికారికంగా ప్రమాణ స్వీకారాలు చేసి గ్రామపాలకులుగా కొలువుదీరనున్నారు. పోటీలో ఎంతమంది అభ్యర్థులున్నప్పటికీ చివరికి గెలుపొందేది మాత్రం ఒక్కరే. కొలువుతీరాక కక్షగట్టే ధోరణితో, స్వార్ధపూరిత ఆలోచనలతో, ఖర్చుపెట్టిన డబ్బును ఎలా రాబట్టుకోవాలోనని, తమకు మద్దతివ్వనివారిపై ఏవిధంగా కక్షపూరిత చర్యలు చేపట్టాలనో గాకుండా ఆదర్శవంతమైన పాలన అందించాలి. అవినీతికి పాల్పడకుండా దాదాపు ఐదు సంవత్సరాలపాటు గ్రామాభివృద్ధికి గ్రామంలోని పలువురితో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలి. ప్రతి కార్యక్రమంలో గ్రామప్రజలను భాగస్వాములుగా చేస్తూ ఎలాంటి కుల, మత, వర్గ భేదాలు లేకుండా అందరినీ సమానంగా చూడాలి.

### పథకాలపై అవగాహన పెంచుకోవాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే ప్రతి పథకంపట్ల అవగాహన పెంచుకోవాలి. ఆ పథకాలను తమగ్రామంలోని పేదలకు, ఎవరు ఏ పథకానికి అర్హులో వారికి ఆ ఫలాలను అందించేందుకు కృషి చేయాలి. గ్రామ పాలకులు గ్రామాభివృద్ధి దిశగా పయనించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. కానీ, చాలా గ్రామాలలో గెలుపొందిన అభ్యర్థులు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఫలాలు వచ్చినా ముందుగా వారి పార్టీ కార్యకర్తలకు ఎలాంటి షరతులు పెట్టకుండా అధిక ప్రాధాన్యతనిస్తూ ఇప్పించడం జరుగుతున్నది. మరీ ముఖ్యంగా గ్రామాలలో ఉచిత పథకాల విషయంలో తమవర్గానికి మద్దతు ప్రకటిస్తూ వర్గపూరిత రాజకీయాలకు తెరలేపుతుంటారు. ఇది మంచి పరిణామం కాదు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే యావత్తు దేశం అభివృద్ధి చెందుతుంది. గ్రామంలోని ప్రతి ఒక్కరు వృద్ధిలోకి వస్తేనే గ్రామంసైతం అభివృద్ధి చెందుతుంది. గ్రామాభివృద్ధి అనేది గ్రామ ప్రథమ పౌరుడిపై ఆధారపడి ఉంటుంది. కావున, గ్రామ ప్రజలందరితో నిస్వార్థంతో, నిజాయితీతో వ్యవహరించాలి. ఎలాంటి పక్షపాత ధోరణి అవలంబించకుండా అర్హులందరికీ ఆసరాగా ఉంటూ అభివృద్ధికి పాటు పడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

### పాలకుల ముందున్న ప్రజాసమస్యలు

గత కొన్ని సంవత్సరాల నుంచి కొన్ని గ్రామాలలో నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వేళ, ట్యాంకర్లతో నీటిని అందించడం జరిగింది. సర్పంచ్ లు సైతం ముందు జాగ్రత్తతో ప్రణాళికాయుతంగా వేసవికాలంలో మంచినీటి సమస్య లేకుండా చూసుకోవాలి. వితంతువులు, వృద్ధులు, అంగవైకల్యం కలిగినవారికి ప్రతి నెల పింఛను వచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలి. ఏమైనా సాంకేతిక సమస్యలతో పేర్లు తొలగించితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించాల్సిన అవసరం ఉన్నది. రేషన్ సరుకులు సక్రమంగా అందుతున్నాయా? ప్రతి నిరుపేదకు ఉపాధిహామీ పథకంలో చోటు ఉన్నదా? రైతు బీమా, రైతుబంధు వస్తుందా? గృహాల కల్పనలో నిరుపేదలకు స్థానమున్నదా? పాఠశాలలు సక్రమంగా నడుస్తున్నాయా? ప్రభుత్వం చేపట్టే పోలియో చుక్కల నిర్వహణ, వాక్సిన్?కు తోడ్పాటు అందిస్తున్నారా? ప్రతి ఒక్కరి ఇంటికి మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు ఉన్నాయా? వీటన్నింటినీ చూసుకోవాల్సిన బాధ్యత వారిపై ఉన్నది. రైతులకు ప్రాధాన్యమిచ్చి ప్రతి రైతుకు పంట లోన్లు, పంట నష్టపరిహారం అందేలా చూసుకోవాలి. వంద శాతం అక్షరాస్యత, పచ్చదనం, - పరిశుభ్రతకు సహకరించాలి. దేశానికి ప్రధాని ఎంతో గ్రామానికి సర్పంచ్?కూడా అంతే. కాబట్టి గ్రామాభివృద్ధి సర్పంచ్? నిజాయితీ, చిత్త శుద్ధిపై ఆధారపడి ఉంటుందని మర్చిపోకూడదు.

## ఆంక్షలు వెంటనే ఎత్తి వేసి లాభాల వాటా, దీపావళి బోనస్ లను

# సింగరేణి రిటైర్మెంట్ కార్మికులకు చెల్లింపులు చేయాలి

### మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం




**మంచిర్యాల, 21,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** లాభాల వాటా, దీపావళి బోనస్ సింగరేణి రిటైర్మెంట్ కార్మికులకు చెల్లింపులకు ఆంక్షలు వెంటనే ఎత్తి వేయాలని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు . 2024-25 కు సంబంధించిన సింగరేణి రిటైర్మెంట్ ఉద్యోగులకు లాభాల వాటా, దీపావళి బోనస్ చెల్లించడానికి సింగరేణి యాజమాన్యం కొత్త ఆంక్షలు పెట్టడం పట్ల మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం యాజమాన్యం విశ్రాంత ఉద్యోగుల వ్యతిరేక సర్క్యులర్ ను , నిబంధనలను వెంటనే రద్దు చేసి 2024-25 కు సంబంధించిన సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు రావాల్సిన లాభాల వాటా , దీపావళి బోనస్ వెంటనే ఏ ఆంక్షలు లేకుండా చెల్లించాలని డిమాండ్ చేస్తునామన్నారు .సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు కేటాయించిన క్వాటర్ ను ఖాళీ చేస్తేనే బోనస్ ను చెల్లిస్తామని మెలిక పెట్టడం సింగరేణి అధికారుల అనాలోచిత నిర్ణయమని, ఈ విధానాన్ని సింగరేణి విశ్రాంత కార్మిక సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు . సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి క్వాటర్ ఖాళీ చేస్తేనే గ్రాడ్యుటీ చెల్లిస్తున్నారని , బోనస్ చెల్లింపులకు కూడా లింక్ పెట్టడం సింగరేణి అధికారుల మూర?త్వం అని ఈ విధానం సరైనది కాదని అన్నారు . కొందరు సింగరేణి అధికారులు కార్మిక వ్యతిరేక విధానాలను అమలు పరుస్తూ కార్మికుల్లో ఆందోళన భావాలు , అశాంతి రేకెత్తించే విస్మయం కలిగించే నిర్ణయాలతో సింగరేణి కంపెనీ ని కొందరు అధికారులు చరిత్రలో అప్రతిష్టపాలు చేసే విధంగా సొంత నిర్ణయాలు తీసుకొని వ్యవహరిస్తున్నారని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. కావున లాభాల వాటా , దీపావళి బోనస్ లను ఏ ఆంక్షలు లేకుండా వెంటనే సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు చెల్లించాలని, లేని ఎడల సింగరేణి లోని అన్ని జనరల్ మేనేజర్ ల కార్యాలయాల ముందు శాంతి యుతంగా నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆదివారం జరిగిన పత్రిక విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఈ పత్రిక విలేకర్ల సమావేశంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య, గౌరవ అధ్యక్షుడు రాళ్ళబండి రాజన్న , ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య, ఉపాధ్యక్షులు ఏ గంగయ్య, కార్యదర్శి సూర్యం , నాయకులు రాజేశం, రామస్వామి, బాపు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి





**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో,డిసెంబర్ 21, (ప్రజా జ్యోతి):** జిల్లాలో ప్రతిభా వంతులను వెలి కితీయడం, క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం లక్ష్యంగా ఆది వారం బంగారుగూడ బాలికల తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షి యల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ (టిఎంఆర్ ఈఐఎస్) వేదికగా నిర్వహించిన జిల్లా స్థాయి గే మ్స్ %౩% స్పోర్ట్స్ మీట్ %-2025 -%26 ముగింపు కార్యక్రమం వై భవంగా జరిగింది. ఈ కార్య క్ర మానికి ముఖ్య అతిథిగా హాజ రైన జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, విద్యార్థులు చ దువుతో పాటు క్రీడలు, సం స్కృతి సహా అన్ని రంగాల్లో రా ణించాలని సూచించారు. క్రీడ ల్లో పాల్గొనడం ద్వారా నాయ క త్వగుణం, జట్టు భావన పెం పొందుతాయని తెలిపారు. గెలిచిన వారిని అభినందిస్తు న్నామని, ఓడిన వారు నిరు త్సాహపడకుండా మరింత కృ షి చేసి వచ్చే పోటీల్లో విజయం సాధించాలని కోరారు. ప్రభు త్వం విద్య, క్రీడలకు ప్రాధాన్య త ఇస్తూ అధిక నిధులు కేటా యిస్తోందని కలెక్టర్ పేర్కొన్నా రు. జిల్లాల వారీగా ఖోఖో, ప రుగుపందెం, బ్యాడ్మింటన్, కబ డ్డీ, వాలీబాల్ సహా ఇతర క్రీడా విభాగాల్లో అదిలాబాద్, నిర్మ ల్, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల నుండి 550 మంది వి ద్యార్థులు పాల్గొని ప్రతి భా పా టవాలు ప్రదర్శించారని, 14 మంది పిఇటీల ఆధ్వర్యంలో వి జయవంతంగా నిర్వహించిన సిబ్బందిని కలెక్టర్ అభినందిం చారు. ఈ కార్యక్రమంలో వి ద్యార్థులు ప్రదర్శించిన సం స్కృతిక కార్యక్రమాలు ఆకట్టు కున్నాయి. అనంతరం విజేత విద్యార్థులకు బహుమతులు, మెమొంటోలు, మెడల్స్ ను కలెక్టర్ అందజేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి కలీం, ప్రిన్సిపల్స్ ఫరిన్, పల్లవి, అధికారులు, ఉపాధ్యాయులు, పిఇటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.



**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని కలిసి అభివృద్ధి పనులు, కేస్లాపూర్ నాగపూర్ జాతరకు రావలసిందిగా కోరిన ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్**

**ఖానాపూర్ డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి):** ఖానాపూర్ ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ని హైదరాబాద్‌లో కలిసిన సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా పథకాల అమలు, గిరిజన ప్రాంతాల సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాలను వివరించిన ఎమ్మెల్యే, స్థానిక ప్రజల ఆశలు ప్రతిబింబించేలా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని కోరారు. అటవీ శాఖ పరిమితుల కారణంగా గిరిజన ప్రాంతాల్లో గృహనిర్మాణ పనులు నిలిచిపోయిన అంశాన్ని ప్రస్తావించనని బొజ్జు పటేల్" ప్రజా జ్యోతి"తో తెలిపారు చికమన్ ప్రాజెక్ట్, త్రివేణి సంగమ అభివృద్ధి, పులిమడుగు, సర్సాపూర్ జె కుమరం భీమ్ ప్రాజెక్టుల పురోగతిని వేగవంతం చేయాలని ఉప ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. పాదయాత్ర సందర్భంగా చేసిన హామీలను సాకారం చేసుకోవడమే ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే మార్గమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కేస్లాపూర్ జాతరకు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ని రావాలని ఆహ్వానించారు

# లోక్ ఆదాలత్ విజయవంతం

**బోథ్ జూనియర్ సివిల్ జడ్జి కుంభ సందీప్**

**బోథ్, డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి):** బోథ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఆదివారం నిర్వహించిన జాతీయ లోక్ ఆదాలత్ కార్యక్రమంలో సుమారు సిసి కేసులలో 84000 రూపాయలు సిసి ఏక్సైజ్ 38 కేసులలో 195000 సమ్మరి ట్రయల్ కేసులలో 646500 రూపాయలు మొత్తం 789 కేసులను పరిష్కారం చేయడం వలన 925500 రూపాయలు ఫైన్ వేయడం జరిగిందని జడ్జి కుంభ సందీప్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపిపి శ్రీధర్ ఏజిపి పంద్రం శంకర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వామన్ రావ్ దేశ్ పాండే బెంచ్ మెంబెర్స్ కే సుభాష్ అంగద్ కేంద్రే రూపేందర్ సింగ్ ఆడెపు హరీష్ కుమ్మరి విజయ్ కుమార్ దమ్మాపాల్ ఎట్టం రాములు యాదవ్ పోలీసు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు ఆదిలాబాద్ జిల్లా బోథ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఈరోజు నిర్వహించిన జాతీయ లోక్ ఆదాలత్ కార్యక్రమంలో సుమారు సిసి కేసులలో 84000



రూపాయలు సిసి ఏక్సైజ్ 38 కేసులలో 195000 సమ్మరి ట్రయల్ కేసులలో 646500 రూపాయలు మొత్తం 789 కేసులను పరిష్కారం చేయడం వలన 925500 రూపాయలు ఫైన్ వేయడం జరిగిందని జడ్జి కుంభ సందీప్ గారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపిపి శ్రీధర్ ఏజిపి పంద్రం శంకర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వామన్ రావ్ దేశ్ పాండే బెంచ్ మెంబెర్స్ కే సుభాష్ అంగద్ కేంద్రే రూపేందర్ సింగ్ ఆడెపు హరీష్ కుమ్మరి విజయ్ కుమార్ దమ్మాపాల్ ఎట్టం రాములు యాదవ్ పోలీసు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు

## నేటి (సోమవారం) నుంచి తిరి గి ప్రజావాణి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 21, (ప్రజా జ్యోతి):** ఈ సోమవారం (22 వ తేదీ) నుంచి ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగు తుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున ఇన్ని రోజులు వాయిదా పడిన ప్రజా వాణి కార్యక్రమం సోమవారం నుంచి తిరిగి ప్రారంభ మవు తుందని అన్నారు. ప్రజలు ఎ వరైనా తమ సమస్యల గురిం చి దరఖాస్తులు ఇవ్వదలుచు కుంటే, ఈ విషయాన్ని గమనిం చి, కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి హా జరై నేరుగా తమ సమస్యలపై ఫిర్యాదులను అధికారులకు సమర్పించవచ్చునని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఇచ్చోడ సర్పంచ్, ఉప సర్పంచ్‌లను ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




**ఇచ్చోడ, డిసెంబర్ 21, (ప్రజా జ్యోతి):** ఇచ్చోడ మండల కేంద్రం లోని మేజర్ గ్రామ పంచాయతీ స ర్పంచ్ గా ఘన విజయం సా ధించిన కొడప జల్లె జాకు ని, ఉప సర్పంచ్ లోక శిరీష్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కల్లెం నారాయణరెడ్డి, షేక్ సాజిద్ ని ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయ కులు ఘనంగా సన్మానించి స త్కరించారు. ఆదివారం దివం గత కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహమూద్ ఖాన్ ఇంట్లో తమ్ముళ్లు, కొడుకులు, శాలు వాతో సన్మా నం చేశ్లఈ కార్యక్రమంలో బోథ్ నియోజ కవర్గం మైనార్టీ చైర్మన్ ముస్త ఫా, మాజీ ఉపసర్పంచ్ షేక్ మహబూబ్ ఖరారు.బాబు సె ట్ షేక్ సాదిక్ గారు సయ్యద్ నౌషద్ గారు మజీద్ ఖాన్ ము హీప్ ఖాన్ మోసిన్ ఖాన్ గారు ముషారఫ్ ఖాన్ గారు శ్యామ్ రెడ్డి వంశీకృష్ణ రెడ్డి మహేందర్ సంతోష్ తదితరులు పాల్గొ న్నారు.

## నిర్మల్ డిసిసి అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్‌కు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మంత్రి సీతక్క



**ఖానాపూర్ డిశంబర్ 21( ప్రజా జ్యోతి ):** జిల్లాపార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన ఖానాపూర్ ఎమ్మెల్యే శ్రీ వెడ్మ బొజ్జు పటేల్ ని హైదరాబాద్‌లో ఆదివారం మంత్రి శ్రీమతి సీతక్క నిర్మల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా బాధ్యతల స్వీకరించిన సందర్భంగా అభినందించారు. సీతక్క మాట్లాడుతూ, బొజ్జు పటేల్ నాయకత్వంలో నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందనే నమ్మకం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి, పార్టీ బలోపేతానికి అంకితభావంతో ఆదివాసి పోరు బిడ్డ పటేల్ కృషి చేస్తారన్న నమ్మకం ఉందని మంత్రి సీతక్క ఆకాంక్షించారు.

# 137 వ సింగరేణి 'డే " సందర్భంగా.. తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్, ఐఎన్టీయూసీ కేంద్ర జనరల్ సెక్రెటరీ, బొగ్గు గనుల వేతనం కమిటీ జేబిసిసిఐ సభ్యులు బి జనక ప్రసాద్ తో " ప్రజా జ్యోతి " పలు విషయాలపై ముచ్చట్లు






- సింగరేణి భవిష్యత్తుపై కాంగ్రెస్ ప్రభుత్వం చాలా నిజాయితీగా పనిచేస్తుంది
- మహిళా ఉద్యోగులకు మోటార్ వైండింగ్ ఏపీ ఆపరేటర్స్ సర్ఫేస్ పంపు ఆపరేటర్ కన్వేర్ ఆపరేటర్ గా అవకాశం ఇవ్వాలి
- సింగరేణిలో నూతన గనులు రాకపోవడానికి గత టిఆర్ఎస్ ప్రభుత్వమే కారణం
- పెన్షన్ పెరగాలన్న, డి ఏ వర్తించాలన్న, ఒక టన్ను బొగ్గు విక్రయించిన దాని నుంచి 3 శాతం చెల్లిస్తే చాలు

**మంచిర్యాల, 21,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** సింగరేణి సంస్థ అంటే దేశం మొత్తంలో ఒక గొప్ప గుర్తింపు గల ప్రభుత్వ రంగ సంస్థ. 136 సంవత్సరాల చరిత్ర ఉన్న ఈ సంస్థ ఈనెల 23న "సింగరేణి డే " ను ఘనంగా జరుపుకోబోతుంది. ఈ సందర్భంగా ప్రస్తుత తెలంగాణ రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న " తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండల చైర్మన్, ఐఎన్టీయూసీ కేంద్ర జనరల్ సెక్రెటరీ, బొగ్గు గనుల వేతనం కమిటీ జేబిసిసిఐ సభ్యులు బి జనక్ ప్రసాద్ తో " ప్రజా జ్యోతి " పలు విషయాలపై ముచ్చ టించడం జరిగింది.

**నమస్కారం జనక్ ప్రసాద్ సార్.. మీకు ముందుగా మా పత్రిక యాజమాన్యం తరపున, సింగరేణి డే శుభాకాంక్షలు.. ...**

జనక్ ప్రసాద్ : థాంక్యూ మీకు మీ పత్రిక యాజమాన్యానికి కూడా ప్రశ్న: సింగరేణి సంస్థ పట్ల పూర్తి గత కొన్ని దశాబ్దాలుగా అవగాహన ఉన్న మీరు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా భాగస్వామిగా ఉన్నారు . మీ ప్రజా ప్రభుత్వం ఎలా పని చేస్తుందని భావిస్తున్నారు..?

జనక్ ప్రసాద్ : కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రభుత్వ పాలన చాలా బాగుంది. ముఖ్యమంత్రి పదవిలో ఉన్న రేవంతరెడ్డి, అయన నాయకత్వంలో ఇతర మంత్రులు ఇచ్చిన హామీలను వరుస క్రమంలో అమలు చేస్తున్నారు. రాబోవు కాలంలో మిగతావి అమలవుతాయి. ప్రజలు ఉప ఎన్నికల్లో, ఇటీవలి సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించడం ప్రజలకు రేవంత్ రెడ్డి పాలన పై నమ్మకం పెరిగింది, పెరుగుతున్నది.

**ప్రశ్న : ప్రభుత్వ పథకాలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శలు వస్తున్నాయి దానికి మీ సమాధానం...?**

జనక్ ప్రసాద్ : బీఆర్ఎస్ అధికారంలో ఉండగా లక్షల కోట్ల అప్పుల వల్ల కొంత స్థాయిలో అమలు కాకుండా ఉన్నాయి, ప్రధానంగా రైతు రుణమాఫీ, రైతుబంధు, రైతు భరోసా, ఉచిత బస్సు , 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ లాంటి పథకాల వల్ల ప్రజలు చాల సంతృప్తిగా ఉన్నారు. రాష్ట్రంలో ఆర్థికంగా బలపడడానికి అనేక పెట్టుబడులు వస్తున్నాయి. తద్వారా బడ్జెట్ పెంచుకున్నాక మిగతావి అమలు జరుగుతారు.

**ప్రశ్న : నేటి ప్రోటీ ప్రపంచంలో సింగరేణి భవిష్యత్తు ఏమిటి..?**

జనక్ ప్రసాద్ : సింగరేణి భవిష్యత్తుపై కాంగ్రెస్ ప్రభుత్వం చాలా నిజాయితీగా పనిచేస్తుంది. ఇప్పటికీ మన చేతిలో ఉన్న గనుల జీవిత కాలం పెంచాలని ప్రయత్నిస్తుంది. ఇతర రంగాలపై దృష్టి పెట్టి ధర్మల్ సోలార్ పవర్ పైపు, గోల్డ్, కాపర్ , గనులపై విస్తరణ పలు రాష్ట్రాలలో ప్రారంభించి కంపెనీ విస్తరణ కోసం కొన్ని వేల కోట్లు కేటాయిసున్నారు . కార్మికులకు లాభాల వాటా ప్రతి సంవత్సరం పెంచుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినం 2024 -25 లాభాలలో కార్మికులకు గతంలో బిఆర్ఎస్ కంటే ఎక్కువ తీసుకున్నారు. ఇంకా విస్తరణ సింగరేణిలో జరుగుతుంది.

**ప్రశ్న : బొగ్గు గనులు ప్రారంభమైన కొన్ని దశాబ్దాల క్రితం మహిళలు అండర్ గ్రౌండ్ లో పనిచేసేవారు తిరిగి ప్రస్తుతరుణం లో చస్తున్నారు . చేయాలంటున్నారు, వీరి కారణంగా బొగ్గు ఉత్పత్తి సాధ్యమే అంటారా..?**

జనక్ ప్రసాద్ : బొగ్గు గనులు ప్రారంభించిన తొలి రోజుల్లో మహిళలు బొగ్గు బావుల్లో లోపల పనిచేశారు. కొన్ని దశాబ్దాల తర్వాత అవకాశం ప్రభుత్వాలు కల్పించలేదు. వారి కుటుంబాలకు అండగా ఉండాలని ప్రభుత్వాలు వారికి ఉద్యోగాలు ఇవ్వడంతో సింగరేణిలో 2 వేల కు పై ఛిలుకు ఉద్యోగాలు చేస్తున్నారు. ఐఎన్టీయూసీ యూనియన్ గా వారికి మోటార్ వైండింగ్, ఏపీ ఆపరేటర్స్, సర్ఫేస్ పంపు ఆపరేటర్, కన్వేర్ ఆపరేటర్ గా అవకాశం ఇవ్వాలని యాజమాన్యాన్ని కోరాము. వారు చేసే పనులతో వారి శక్తిని వినియోగించుకోవాలి.

**ప్రశ్న : బొగ్గు గనులను కేంద్ర ప్రభుత్వం వేలం వేసే విధానాన్ని మీరు సమర్థిస్తారా..?**

జనక్ ప్రసాద్ : బొగ్గు బ్లాక్ లను వేలం నిర్వహించిన కేంద్రం 2015 ఎంఎండి ఆర్ యాక్ట్ ద్వారా నిర్వహించింది. ఇది బిజెపి ప్రభుత్వ విధానం. కానీ కాంగ్రెస్- ఐఎన్టీయూసీ 1973 వ సంవత్సరంలో ఇందిరాగాంధీ 339 ప్రభుత్వ రంగ సంస్థలను జాతీయం చేసి ప్రజలకు అంకితం ఇచ్చారు. దాని ద్వారా దేశంలో కార్మికులకు ఉద్యోగ భద్రత, ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్, గ్రాడ్యుటి, యాక్సిడెంట్ కంపన్సేషణ్ , విద్య, వైద్యం, నివాసం లాంటి అనేక సౌకర్యాలను కార్మికులు నేడు అనుభవిస్తున్నారు. కానీ బిజెపి అధికారంలోకి వచ్చాక పూర్తిగా యాజమాన్యాల్కు అనుకూలంగా చట్టాలను తచ్చి దేశంలో పెట్టుబడుల ఉపసంహరణ ప్రైవేట్ లను ప్రారంభించారు. దానివల్ల సింగరేణి కూడా నూతన బొగ్గు గనుల కోసం యాక్షన్ లో పాల్గొనాల్సిన పరిస్థితి వచ్చింది. బి ఆర్ఎస్ పార్టీ వేలంకు వెళ్లకపోవడం వల్ల మన రాష్ట్రంలో నాలుగు గనులు ప్రైవేట్ దిశగా వెళ్లాయి. సింగరేణిలో నూతన బొగ్గు గనులు రాకపోవడానికి టిఆర్ఎస్ ప్రభుత్వం కారణం. గత పది సంవత్సరాలు అనగా 2014 నుంచి 2023 వరకు ఒక గని తీసుకురాకపోవడం ముఖ్య కారణం, 2017 ఎంఎండిఆర్ యాక్టివ్ వచ్చిన తర్వాత కేంద్రం పూర్తిగా రాష్ట్రాల్లో ఉన్న ఖనిజ సంపదలను వేలం ద్వారా ప్రైవేట్ వ్యక్తులకు దారా దత్తం చేస్తుంది. టిఆర్ఎస్ హయాంలో వారు వేలంకు వెళ్లకుండా వారి అనుకూల పారిశ్రామవేత్తలకు కొత్తగా వచ్చేలా వారికి అనుకూలంగా వ్యవహరించి సింగరేణి కొత్త గనులు రాకుండా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గుర్తింపు సంఘం, ప్రాతినిధ్య సంఘాలు సింగరేణి సిఎండి కి ,డిప్యూటీ సీఎం కి లేఖల్ ద్వారా యాక్షన్ లో పాల్గొనాలని వివరించిన కారణంగా , ఇచ్చినందువల్ల డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఈ కంపెనీని నిర్ణరించాలని, కొత్తబావులకు కేంద్ర నిర్వహించే వేలంలో పాల్గొనాలని ఆదేశించినందువల్ల, కేంద్రం ఎప్పుడు వేలం నిర్వహించిన సింగరేణి యాజమాన్యం వేలంలో పాల్గొని కొత్తగా గనులను సాధించి తద్వారా సింగరేణిలో ఉత్పత్తి, నిరుద్యోగం, ఉద్యోగం భద్రత దిశగా అడుగులు వేస్తుంది.

**ప్రశ్న : బొగ్గు గని కార్మికులకు పెన్షన్ విధానంలో పెరుగుదల లేకపోవడానికి కారణం ఏమిటి..?**

జనక్ ప్రసాద్ : పెన్షన్ పెరుగుదల లేకపోవడానికి కారణం దాని నిర్వహణ సరిగ్గా లేకపోవడం. పెన్షన్ కడుతున్న వారి కంటే తీసుకునే వారు ఎక్కువగా ఉన్నారు. ప్రస్తుతానికి కార్మికులు 3 న్నర శాతం, యాజమాన్యం 3 న్నర శాతం కలిపి మొత్తం 7 శాతం కడుతున్నారు. ఒకటన్ను బొగ్గు విక్రయించగా అందులో నుంచి 20 రూపాయలు ఇంకా లోటుగా ఉన్నది. పెన్షన్ పెరగాలన్నా, డిఏ వర్తించాలన్న ఒక టన్ను బొగ్గు విక్రయించిన దాని నుంచి 3 శాతం తీస్తే పెన్షన్ పెరుగుతుంది.

**ప్రశ్న : సింగరేణిలో కార్మికుల సంఖ్య తగ్గుతూ వస్తున్నది. అండర్ గ్రౌండ్ గనులు మూతపడుతున్నాయి. సింగరేణి ప్రాంత యువత భవిష్యత్తు ఏమిటి..?**

జనక్ ప్రసాద్ : సింగరేణిలో గనులు మూతపడుతున్నాయంటే వాటి స్థానంలో కొత్త గనులు వస్తే కార్మికుల సంఖ్య పెరుగుతుంది. అంతేకాకుండా యాంత్రికరణ వల్ల, ఓపెన్ కాస్ట్ ల వలన కార్మికులు తగ్గుతున్నారు. నూతన గనులు రావాలి. తెలంగాణలో ఉన్న బొగ్గు నిలువలు మనమే తవ్వాలి. ప్రభుత్వాలు పెట్టుబడులు పెట్టాలి. యువతకు ఉపాది లభిస్తుంది. సింగరేణిలో అవసరం ఉన్న మిషనరీ స్పేర్ పార్ట్స్ అలాగే ప్రూఫ్ బోల్ట్ లాంటి వాటిల్లో నిరుద్యోగ యువకులకు శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి కల్పించాలి...

**ప్రశ్న : మెడికల్ ఇన్వాల్యుడేషన్ అనగా మెడికల్ అన్ ఫిట్ కొనసాగుతుందా..? రద్దు అవుతుందా..?**

జనక్ ప్రసాద్ : మెడికల్ ఇన్వాల్యుడేషన్ 2025 లో వెనుకబడ్డ మాట వాస్తవం. గత 10 సంవత్సరాలలో కొత్త గనులు లేకపోవడం వలన మెడికల్ ఇన్వాల్యుయేషన్ ఇవ్వలేకపోయారు. కానీ ఈ ప్రాంత నిరుద్యోగులకు ఇన్వాల్యుడేషన్ కచ్చితంగా ఇవ్వాలి. చర్యలు తీసుకోవాలని ఐఎన్టీయూసీ ముఖ్యమంత్రి డిప్యూటీ సీఎం మంత్రులను కలిసి పోరాటం జరిగింది.

**ప్రశ్న : సింగరేణిలో మారు పేర్ల మార్పు సొంత ఇంటి కల, ఇన్కమ్ టాక్స్ రద్దు.. సాధ్యమైన పనులేనా.. ?**

జనక్ ప్రసాద్ : ఈ అంశాలలో యాజమాన్యం నిర్ణకుశత్వంగా వ్యవహరిస్తుంది.. ప్రభుత్వానికి సరైన సూచన ఇవ్వకుండా అధికారులు కాలయాపన చేస్తున్నారు. ఇన్కమ్ టాక్స్ రద్దు అంశం కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంది. ఇన్కంటాక్స్ పర్స్ పై రిఫండ్ యాజమాన్యం పరిధిలోనిది. కేవలం 93 కోట్లు చెల్లిస్తే కార్మికునికి 60 నుంచి 80 వేల లాభం చేకూడుతుంది.

**ప్రశ్న : చివరగా సింగరేణి భవిష్యత్తు కోసం ప్రస్తుతం ఉన్న అధికారులు ఏ విధంగా పనిచేస్తే ముందుకు సాగుతుందని భావిస్తున్నారు..? దీనిపై యూనియన్ పరంగా మీ సలహా ఏమిటి.?**

జనక్ ప్రసాద్ : సింగరేణి అధికారులు గతంలోని, ఇప్పుడు కూడా ఉదయం 7 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు అవిశ్రాంతంగా పనిచేస్తున్నారు . ప్రకృతి విరుద్ధమైన పనిలో ఎన్నో ప్రమాదాలని, ఆటుపోట్లను ఎదుర్కొంటూ కార్మికులు, అధికారులు పనిచేస్తున్నారు. గత సంవత్సరంలో పదికి పైగా మైన్స్ యాక్సిడెంట్లో చనిపోయారు. కానీ నేడు ఆ సంఖ్య చాలా వరకు తగ్గించారు. సేఫ్టీగా పనిచేస్తున్నారు. కార్మికులకు ఎస్ఓపీలు రూపొందించి రక్షణ పై అవగాహన కల్పిస్తూ పని చేపిస్తున్నారు. అయినా అధికారులకు రావాల్సిన పిఆర్పిని యాజమాన్యం ఇవ్వడం లేదు. వారికి వెంటనే పిఆర్పి చెల్లించాలి. వారికి కొన్ని సౌకర్యాలను మెరుగుపరచాలి. ఇక తన అభిప్రాయం ఏమిటంటే, సింగరేణి తద్వారా అధికారులు, సూపర్వైజర్లు ,కార్మికులు బొగ్గు ఉత్పత్తిని పెంచదానికి కృషి చేయాలి. 137 వ సింగరేణి ఆవిర్భావ నాడు అందరం కలిసి పండుగ జరుపుకొని మన తర్వాత భావితరాల వరకు సింగరేణి సంస్థను కొనసాగించాలని కోరుకుంటున్నాను.

# రిమ్స్ లో జాబ్ ఫ్రాడ్ ఘటన లో ముగ్గురిపై కేసు ఇద్దరు అరెస్ట్

- బాధితుని వద్ద నుండి రూ 40 వేలు వసూలు
- దుర్గం ఎస్సీ లేబర్ కాంటాక్ట్ కో- ఆపరేటివ్ సొసైటీ ఆదిలాబాద్ పేరుతో మోసం
- ప్రధాన నిందితుడు, అనుచరు డు అరెస్ట్, మరొకరి పరారీ
- సంస్థ ద్వారా మోసపోయిన బాధితులు ఎవరైనా ఉంటే నిర్భయంగా జిల్లా పోలీసుల ను సంప్రదించవచ్చు
- ఉద్యోగుల పేరుతో మోసం చేసే బ్రోకర్లను, నకిలీ సంస్థలను న మ్మవద్దు, డబ్బులు ఇవ్వద్దు
- ఆదిలాబాద్ టు టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు



**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 21, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ లోని కైలాస్ నగర్ కు చెందిన దుర్గం శేఖర్(50), మహేందర్ (దుర్గం శేఖర్ పిఏ, కెఆర్ కె కాలనీ కి చెందిన కావా టి మోహన్ (29), లు రిమ్స్ లో ప్రభుత్వ ఉద్యోగాలు, కాం ట్రాక్టు ఉద్యోగాలు ఇప్పిస్తాం అం టూ బాధితున్ని వద్ద ఏడు నె లల పని చేయించి, వేతనాన్ని ఇవ్వకుండా పలువురిని మో సం చేసినటువంటి ఘటనలో ఆదిలాబాద్ పట్టణానికి చెంది న ముగ్గురి పై కేసు నమోదు చే సి ప్రధాన నిందితుడు, ఆయన అనుచరులని అరెస్టు చేసినట్లు ఆదిలాబాద్ టు టౌన్ ఇన్స్పెక్ట ర్ కె నాగరాజు తెలిపారు. బాధితుడు అంకోలి గ్రామానికి చెందిన మెస్రం రాహుల్ 2024 సంవత్సరం ఏప్రిల్ లో దుర్గం శేఖర్ ద్వారా నిర్వహించ బడు తున్న దుర్గం ఎస్సీ లేబర్ కాం టాక్ట్ కో-ఆపరేటివ్ సొసైటీ ద్వా రా రిమ్స్ లో తన అనుచరు లైన మహేందర్, మోహన్ లకు 40 వేల రూపాయలను ఇచ్చి ప్రైవేటు ఉద్యోగానికి నెలకు 15000 చొప్పున ఉద్యోగంలో చేరాడు. నవంబర్ 2024 నుం డి ఏడు నెలలు ఉద్యోగం చేసి న తర్వాత కూడా అతనికి ఎ లాంటి వేతనం ఇవ్వక పోయే సరికి అతను తిరిగి వీరికి తన డబ్బులు తనకు ఇవ్వాలంటే అడగక వీరు నిరాకరించడం తో టూ టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా, టూ టౌన్ ఇన్స్పెక్టర్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించగా ఈరోజు ప్రధాన నిందితుడు దుర్గం శేఖర్ మరియు అతని అనుచరుడు మోహన్ లను అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ఇంకొక అనుచరు డు పరారీలో ఉండగా అతనిని త్వరలోనే పట్టుకోవడం జరుగు తుందని తెలిపారు. ఇప్పటి వ రకు వీరు ఆరుగురిని మోసం చేసినట్లు ప్రాథమిక విచారణ లో తేలిందని, ఈ సంస్థ ద్వారా మోసపోయిన అభ్యర్థులు ఎ వరైనా ఉంటే నిర్భయంగా జి ల్లా పోలీసు యంత్రాంగాన్ని సం ప్రదించవచ్చని తెలిపారు. నిరు ద్యోగులు ఎలాంటి బ్రోకర్లను, సొసైటీలను నమ్మవద్దని, వాటి ని నమ్మి డబ్బులను ఇవ్వవద్ద ని, ప్రభుత్వ ఉద్యోగాలు నోటి ఫికేషన్ ద్వారా భర్తీ చేయబడ తాయని తెలిపారు. నిరుద్యో గులను మోసం చేసే వారి పట్ల జిల్లా పోలీస్ యంత్రాంగం కఠి నంగా వ్యవహరిస్తూ, పోలీసు చర్యలను తీసుకుంటుందని, ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# పని హక్కును కాలరాస్తున్న బిల్లు

**-మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును మార్చడం సిగ్గుచేటు షేక్ షాకీర్**



**బోథ్, డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి):** గతంలో యూపీఏ ప్రభుత్వం మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో 2005లో ప్రవేశపెట్టినట్లుగా బోథ్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు షేక్ షాకీర్ పేర్కొన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరును తొలగించడం సిగ్గుచేటు అని తెలిపారు. దేశ ప్రజల నిరుద్యోగతను, వ్యవసాయ , కార్మిక రంగాలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ మన్మోహన్ సింగ్ యొక్క దూరదృష్టితో మహాత్మ గాంధీ ఆదర్శాలను విశ్వసించి భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 41 ప్రకారం ప్రతి పౌరునికి ఉపాధి లభించాలనే దృఢ సంకల్పంతో ఏర్పడినదే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం-2005. ఈ పథకం ద్వారా గత రెండు దశాబ్దాలుగా వ్యవసాయ రంగంలో అనేకమంది కూలీలకు ఉపాధి కల్పించడంతోపాటు దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన పథకం ఇది. కానీ నేడు కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరును తీసి ఈ పథకానికి మరో పేరును మార్చడం అంటే మహాత్మా గాంధీ గారి ఆలోచనలను, ఆదర్శాలను అవమానించడమే. దేశ ప్రజలకు ఉపాధి ఇవ్వడం చేతకాక ఉన్న పథకాలకు పేర్లు మార్చుకుంటూ ఈ పథకం యొక్క ముఖ్య లక్ష్యం ను నీరుగార్చే విధానాలు అవలంబించడం మానుకోవాలి.

# అడెల్లి పోచమ్మ ను దర్శించుకున్న ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**సారంగాపూర్, డిసెంబర్ 21,ప్రజా జ్యోతి:** మండలంలోని ప్రసిద్ధి చెందిన అడెల్లి శ్రీ మహా పోచమ్మ ను ఆదివారం భక్తులతో కిటకిటలాడింది ఉదయం నుండే భక్తులు అమ్మవారిని దర్శించేందుకు బారులు తీరారు. నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి దంపతులు అడెల్లి పోచమ్మను దర్శించుకొని పట్టు వస్త్రాలు సమర్పించారు .ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులను ఇంచార్జి ఈఓ భూమయ్య శాలువాతో సన్మానించారు.వారివెంట బిజెపి జిల్లా, మండల నాయకులు ఆలయ ధర్మ కర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

# ఖానాపూర్ లో ముఃజి గె మల్లన్న పల్లకి ఊరేగింపు

**ఖానాపూర్ డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి) :** యాదవుల ఆరాధ్య దైవం ముఃజి గె మల్లన్న పల్లకి ఊరేగింపు ఖానాపూర్ లో ఘనంగా నిర్వహించారు ప్రతి ఏటా పుష్య మాసంలో జరిగే మల్లన్న పండగ సందర్భంగా ఖానాపూర్ ప్రాంతానికి చెందిన యాదవులు పాల్గొనగా మహిళలు మల్లన్న దేవుని కి హారతి సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు కోరిన వరాలు ఇచ్చే మల్లన్న దేవుని కృపను కొనియాడారు ముఃజీగా మల్లన్న పండగ సందర్భంగా ప్రతిఏట భక్తులతో జాతర కార్యక్రమం జరుగుతుందని మల్లన్న ప్రసాదంగా బండారు బొట్టును పంచారు యాదవ సంఘానికి చెందిన దాసరి నడిపి పోసులు యాదవ్, ముడిగే మల్లేష్ నాగుల భీమన్న దాసరి భీమన్న బోడ మల్లయ్య రాపల్లి రాజు మల్లేష్ నాగుల మల్లయ్య యాదవుల తోపాటు యాదవ మహిళలు పాల్గొన్నారు





# పి ఆర్ టు యు అధ్యక్షుడిగా దురిశెట్టి శ్రీనివాస్

**ఖానాపూర్ డిసెంబర్ 21( ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ మండలం పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులుగా దుర్శెట్టి శ్రీనివాసను ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నుకున్నారు స్థానిక విద్యానగర్ లో గల పిఆర్టియు భవన్లో ఉపాధ్యాయ సభ్యులు పాల్గొని వీఆర్ఓ అధ్యక్షుడిగా శ్రీనివాసును ఎన్నుకొని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో రాష్ట్రబాధ్యులు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరేంద్రబాబు రమణారెడ్డి,కోట వేణు అంబటి గంగన్న బెజ్జంకి మురళి బోనగిరి నరేందర్ తో పాటు పలువురు ఉపాధ్యాయులు శ్రేయోభిలాషులు శ్రీనివాస్ ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు

**ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ పరీక్ష లో మినహాయించాలి**

**ఖానాపూర్ డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి ):** సర్వీస్ లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నవాళ్ళకి టెట్ పరీక్ష నుంచి మినాయింపు ఇవ్వాలని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బి నరేంద్ర బాబు,బివి రమణారావు అన్నారు ఆదివారం మండలంలోని పి ఆర్ టి యు భవన్ లో జరిగిన మండల అధ్యక్ష ఎన్నిక కార్యక్రమంలో ఆదివారం పాల్గొని మాట్లాడారు ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారని ప్రభుత్వం ప్రతినెల 700 కోట్లు విడుదల చేస్తామని చెప్పిన హామీ నీ కూడా విస్మరించారని అన్నారు వెంటనే పెండింగ్ బిల్స్ మంజూరు కోసం నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు



# ఐసిటీ ఉద్యోగులు సీఐటీయూలో చేరిక నూతన జిల్లా కమిటీ ఎన్నిక

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 21 ప్రజా జ్యోతి:** తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఇన్‌స్ట్రక్టర్ కంప్యూటర్ టీచర్స్ (ఐసీటీ) ఉద్యోగులు సీఐటీయూ యూనియన్ నిర్వహిస్తున్న కార్మిక%-%ఉద్యోగ పోరాటాలకు ఆకర్షితులై భారీ సంఖ్యలో సీఐటీయూ యూనియన్‌లో చేరారు. ఈ సందర్భంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో సమావేశం నిర్వహించి నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజేందర్ మాట్లాడుతూ, జిల్లావ్యాప్తంగా ఉన్న ఐసీటీ ఉద్యోగులు సీఐటీయూలో చేరడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నూతన కమిటీని అభినందించిన ఆయన, భవిష్యత్తులో ఐసీటీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సీఐటీయూ నిరంతరం పోరాటం చేస్తూ వారి హక్కులు సాధించడంలో ముందుండాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు మరియు ఇన్‌స్ట్రక్టర్ కంప్యూటర్ టీచర్స్ యూనియన్ నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా వెలిశాల కృష్ణమాచారి, అధ్యక్షులుగా కె. జాలీం షా, ప్రధాన కార్యదర్శిగా జి. లక్ష్మి, కోశాధికారిగా ఎస్. తిరుపతిని ఎన్నిక చేశారు. సహాయక కార్యదర్శులుగా పి. శారద, కె. సురేందర్, ఏ. ఈశ్వర్, ఉపాధ్యక్షులుగా జి. స్వప్న, కె. జ్యోతి రాం, ఎం. లక్ష్మణ్, ఎం. తులసి రాం లను ఎన్నుకున్నారు. అదనంగా 32 మంది జిల్లా కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు ఐసీటీ ఉద్యోగుల సమస్యలపై ఐక్యంగా పోరాడుతూ, ఉద్యోగ భద్రత, వేతనాలు మరియు సేవా నిబంధనల మెరుగుదల కోసం కృషి చేస్తామని తెలిపారు.

## ప్రజల చేత నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డ్ మెంబర్ల ప్రమాణ స్వీకారం

**సిర్పూర్(టి)మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి**

**డిసెంబర్ 21, సిర్పూర్ (టి) నియోజకవర్గస్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) తాలూకా హెడ్ క్వార్టర్ మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఎంఈఓ సాంబశివుడు ఆధ్వర్యంలో ప్రజలచేత నూతనం గా ఎన్నుకోబడిన పాలక వర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం రేపు 22వ తేదీ సోమవారం రోజున ఉదయం 10:30 గంటల కు ఉంటుందని స్పెషల్ ఆఫీసర్ మండల విద్యా ధికారి సాంబశివుడు, గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ..రెండవ విడత సాధారణ ఎన్నికల ద్వారా గ్రామపంచాయతీ ప్రజల చేత నూతనంగా ఎన్నుకో బడిన సిర్పూర్(టి)మేజర్ గ్రామ పంచా యతీ సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డ్ మెంబర్ల ప్రమాణ స్వీకార కార్యక్ర మంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు, గ్రామ ప్రజలు, అన్ని పార్టీల రాజకీయ నాయకులు, యువజన సంఘా లు, మహిళా సంఘాలు ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి హాజరై, విజయవంతం చేయాలని అన్నారు.




# సిర్పూర్(టి)12వ వార్డ్ సభ్యురాలిగా బోర్కుట్ లలిత వార్డ్ అభివృద్దే ముఖ్య ధ్యేయం గా పనిచేస్తా



**డిసెంబర్ 21 సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలోని షేక్ అహ్మద్ 12వ వార్డు సభ్యురాలి గా బోర్కుట్ లలిత ఘనవిజయం 12వ వార్డులో ముగ్గురు పోటీలో ఉండగా బోర్కుట్ లలితకు 211 ఓట్లు రాగా, తన సమీప ప్రత్యర్థి అభ్యర్థికి 144 ఓట్లు మరొకరికి 75 ఓట్లు వచ్చాయని అన్నారు.తన సమీప ప్రత్యర్థి పై 133 ఓట్ల మెజార్టీతో గెలుపొంది 12వ వార్డ్ సభ్య స్థానాన్ని కైవాసం చేసుకు న్నానని అన్నారు. అనంతరం వారు గెలిపించిన వార్డు ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.తనపై నమ్మకంతో అత్యధిక ఓట్లతో గెలిపించి గ్రామ ప్రజలకు సేవలు అందించే అవకాశం కల్పించారని అన్నారు. అనంతరం 12వ వార్డ్ సభ్యురా లు బోర్కుట్ లలిత మాట్లాడుతు నన్ను నమ్మి నాపై విశ్వాసంతో ఓట్లు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీ తో గెలిపించిన వార్డు ప్రజలకు అండగా తోడుగా,ధైర్యంగా ఉండి అనునిత్యం అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని అన్నారు .వార్డులో స్ట్రీట్ లైట్లు కల్పిస్తానని, డ్రైనేజీల సమస్యను పరిష్కరించి పిసి రోడ్ల సౌకర్యం కల్పిస్తానని అన్నారు.దాంతో పాటు ప్రభుత్వ పథకాలు, పింఛన్లు,లాంటి అన్ని సమస్యల పై దృష్టి సారించి ప్రతి సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని అన్నారు. ప్రజల సలహాలు సూచనలు తీసుకొని 12వ వార్డుల అభివృద్ధి చేయడా నికి శక్తి వంచనగా పని చేసి పార దర్శకతతో,జవాబుదారీతనంతో నిస్వార్థంగా అభివృద్దే లక్ష్యంగా ప్రజలకు అండగా ఉండి సేవలు అందిస్తానని అన్నారు.ఓటు వేసి గెలిపించిన ప్రజల రుణం తీర్చు కుంటానని అన్నారు.

# 11వ వార్డ్ అభివృద్దే ముఖ్య లక్ష్యంగా ప్రజలకు అందుబాటు లో ఉండి సేవలు అందిస్తా

**ఓట్లు వేసి మెజార్టీతో గెలిపిం చిన 11 వార్డ్ ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు**

**11 వ వార్డ్ సభ్యురాలు ఎల్ములే కల్పన యువరాజ్**



**)డిసెంబర్ 21 సిర్పూర్ (టి) నియోజకవర్గ స్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలోని 11 వ వార్డు సభ్యురాలిగా ఎల్ములే యువరాజ్ ఘన విజయం సాధించి 11వ వార్డ్ మెంబర్ స్థానాన్ని కైవాసం చేసుకున్నారు అనంతరం వారు గెలిపించిన వార్డు ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.తనపై నమ్మకంతో అత్యధిక ఓట్లతో గెలిపించి 11వ వార్డు ప్రజలకు సేవలు చేసే అవకాశాన్ని కల్పించారని అన్నారు.11వ వార్డ్ సభ్యురాలు ఎల్ములే కల్పన యువరాజ్ మాట్లాడుతూ..నన్ను నమ్మి నాపై విశ్వాసంతో గెలిపించిన సిర్పూర్ (టి) గ్రామ 11వ వార్డ్ ప్రజలతో పాటు గ్రామ ప్రజలకు అండగా తోడుగా ధైర్యంగా ఉండి అనునిత్యం అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని అన్నారు. వార్డులో విద్యుత్ స్తంభాలకు స్ట్రీట్ లైట్లు కల్పిస్తానని,డ్రైనేజీల సమస్యను పరిష్కరిస్తానని అన్నారు.పిసి రోడ్ నిర్మిస్తానని అన్నారు.దాంతో పాటు ప్రభుత్వ పథకాలు, పింఛన్లు లాంటి అన్ని సమస్యల పై దృష్టి సారించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని అన్నారు. 11వ వార్డు రూపు రేఖలు మార్చి అభివృద్ధి చేయడానికి ప్రజల సలహాలు సూచనలు తీసుకొని వార్డు అభివృద్ధి చేయడానికి శక్తి వంచనగా పని చేసిఅభివృద్దే ముఖ్యలక్ష్యంగా పారదర్శకతతో, జవాబుదారీ తనంతో నిస్వార్థంగా గ్రామ అభివృద్దే లక్ష్యంగా ప్రజలకు అండగా ఉండి సేవలు చేసి ఓట్లు వేసి గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు.

# కాగజ్నగర్ మైనార్టీ గురుకుల బాలుర బ్లాక్ 01 పాఠశాలలో మూడు జరిగిన క్రీడల్లో విజేత

**డిసెంబర్ 21, సిర్పూర్ (టి) నియోజకవర్గ స్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్ నగర్ బల్లాలలో ఉన్న మైనారిటీ గురుకుల పాఠ శాల బ్లాక్ 01 లో ప్రిన్సిపాల్ రోమీ ప్రతిభ అధ్యక్షతన జరిగిన గత మూడు రోజుల క్రీడా మహోత్సవ ములో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మైనార్టీ గురుకుల 10 పాఠశాలల విద్యార్థులకు జరిగిన క్రీడల్లో ఆయా పాఠశాలల ఉపా ధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొనగా,ముగింపు క్రీడ మహో త్సవ సందర్భంలో గెలుపొందిన జట్లకుబహుమతులు,మెమొంట్లో అందజేయ డానికి డిస్టిక్ మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ మొహమ్మద్ నదీమ్ ఖూద్దూసి,ఆర్ఎల్సి డాక్టర్ రాజేంద్ర,విజిలెన్స్ అధికారి తాహి రుద్దీన్, ఈ ముగింపు కార్యక్రమా నికి హాజరైనారు.అట్టి తరుణంలో ఈకార్యక్రమానికిఆహ్వానం అందు కున్న కాగజ్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్,జైనూర్, మంచిర్యాల్,చెన్నూర్,నిర్మల్, ఆదిలాబాద్,వివిధ పది మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి, మెమొంటోల్లు అందజేశారు. అనంతరం డిఎండబ్ల్యూఓ మొహమ్మద్ నదీమ్ ఖూద్దూసి, విజిలెన్స్ అధికారి తాహిరుద్దీన్, ప్రిన్సిపాల్ రోమి ప్రతిభ మాట్లాడు తూ..గత మూడు రోజుల నుండి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని 10 మైనార్టీ గురుకుల పాఠశాలల విద్యార్థులకు వివిధ రకాల క్రీడా ఆటల పోటీలను కాగజ్నగర్ మైనార్టీ గురుకుల పాఠశాల బ్లాక్ 01 లో నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ మూడు రోజులు ఉదయం నుండి సాయంత్రం వరకు ఆటల పోటీల నిర్వహించి వచ్చిన విద్యార్థులతో పాటు ఉపాధ్యాయ సిబ్బందికి భోజనా లతో పాటు అన్ని రకాల సౌకర్యా లు కల్పించడం జరిగిందని అన్నారు.అదేవిధంగా ఆటల పోటీలు విజేతలుగా నిలిచిన ఆయా పాఠశాలల విద్యార్థులకు బీఎండబ్ల్యూ,ఆర్ఎల్సి,విజిలెన్స్ అధికారి సర్కిల్ ఇన్స్పెక్టర్, విద్యా ర్థులతో సహా వచ్చిన ఉపాధ్యాయ సిబ్బందితోవిద్యార్థులకు బహుమ తులు ప్రధానం చేసి అందజేశామ ని అన్నారు.ఇదే ఉత్సవంతో మైనార్టీ గురుకులాల విద్యార్థులు అన్నింట్లో రాణించాలని, క్రీడలతో పాటు ఉన్నత విద్య అభ్యసించా లని, మంచి నడవడిక కలిగి, ఉండాలని అన్నారు.